RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి186 పేజీలు 04 సోమవారం22డిసెంబర్2025



# ఇరిగేషన్‌ను నాశనం చేసింది కేసీఆరే..

మన సాక్షి గొంతుక డెస్క్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు 90 శాతం అబద్ధం అనితెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇరిగేషన్ వ్యవస్థను కేసీఆర్ సర్వనాశనం చేశారని మండిపడ్డారు. కాళేశ్వరం తెలంగాణకు గుండెకాయ అని లక్షల కోట్లు పోసి కట్టారు.. తీరా చూస్తే ఆ ప్రాజెక్టు కుప్పకూలిపోయిందని మంత్రి ఉత్తమ్ విమర్శించారు.లక్షల కోట్లు బూడిదలో పోసిన పన్నీరుగా మారిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల తెలంగాణలో ఒక్క రైతుకు లాభం జరుగలేదని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కేసీఆర్ తాకట్టు పెట్టారని సీరియస్ అయ్యారు. కేవలం కమీషన్ల కోసమే భారీ ప్రాజెక్టు కట్టారని అన్నారు.



# పేరు మారింది.. పంతం నెగ్గింది!

మన సాక్షి గొంతుక డెస్క్ మంత్రి నరేంద్ర మోడీ పంతం నెగ్గింది. చివరి నిమిషం వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన పోరాటం ఫలించలేదు. చివరకు మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లే ఆమోదం పొందింది.ఆదివారం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో నిరసనలు జరుగుతున్న సమయంలోనే, హైదరాబాద్ లో శీతాకాల విడిది కోసం వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ బిల్లుకు ఆమోద ముద్ర వేశారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ను రాష్ట్రపతి భవన్ ఆదివారం సాయంత్రం విడుదల చేసింది.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఇప్పుడు వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ (వీబీజీ రామ్ జీ) అనే కొత్త పేరు పెట్టారు.పార్లమెంటులో బిల్లుకు వేగంగా ఆమోదం లభించగా, తాజాగా రాష్ట్రపతి కూడా సంతకం చేయడంతో మోడీ పంతమే నెగ్గింది.

# ఫ్యూచర్ సిటీ ఎవరికి కావాలి




మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో ఏం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డిని కేసీఆర్ ప్రశ్నించారు. నీ ఫ్యూచర్ సిటీ.. తొక్కలో సిటీ ఎవడికి కావాలన్నారు. హైదరాబాద్‌ను నువ్వేమైనా పెంచావా అని నిలదీశారు. 400 ఏండ్ల చరిత్రతో హైదరాబాద్ పెద్ద సిటీ అయ్యిందని తెలిపారు. ఇలా అన్ని రాష్ట్రాలకు పెద్ద సిటీలు తయారవవ్వని తెలిపారు. బెంగాల్‌కు కోల్‌కతా ఉంది.. మహారాష్ట్రకు ముంబై ఉంది.. మనకు హైదరాబాద్ ఉంది.. కర్ణాటకకు బెంగళూరు ఉంది.. తమిళనాడుకు చెన్నై ఉంది.. ఢిల్లీ ఇవి కాకుండా వేరే రాష్ట్రాలకు లేవు అని గుర్తుచేశారు. అంత చరిత్ర ఉన్న హైదరాబాద్ మహానగరాన్ని దృష్టిలో పెట్టుకుని ఫార్మా సిటీ తీసుకొచ్చామని తెలిపారు. ఇవాళ సిటీ మొత్తం గబ్బు లేచిపోవాలి.. నువ్వేమో ఫ్యూచర్ సిటీ.. తొక్కలో సిటీ అని దిక్కుమాలిన పాలసీలు తీసుకొస్తూ.. రియల్ ఎస్టేట్ బ్రోకర్ దందా చేస్తున్నావని మండిపడ్డారు.

# లాభాల్లోకి ఆర్టీసీ



మన సాక్షి గొంతుక డెస్క్ మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందనిడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యాఖ్యానించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ.255 కోట్ల ట్రిప్స్ పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. పీఎం ఈ- డ్రైవ్ కింద హైదరాబాద్‌కు 2,800 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని, నిజామాబాద్, వరంగల్‌కు 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించామని తెలిపారు.

# ఆల్‌టైమ్ రికార్డ్ ధరకు కోడిగుడ్డు!



మన సాక్షి గొంతుక డెస్క్ గత కొద్ది నెలలుగా కోడిగుడ్ల ధరలు పెరుగుతున్న పరిస్థితి ఉండగా తాజాగా గుడ్డు ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. పౌల్ట్రీ రంగ చరిత్రలోనే మొదటిసారి కోడిగుడ్డు ధరలను చూసి వినియోగదారులు, వ్యాపారులు షాక్ కు గురవుతున్నారు.బహిరంగ మార్కెట్లో ఐదు రూపాయల నుంచి ఆరు రూపాయల వరకు లభించిన కోడి గుడ్డు ధర ఇప్పుడు ఏకంగా ఎనిమిది రూపాయలకు చేరుకుంది.

# దమ్ముంటే రా తేల్చుకుందాం..

## కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్




మన సాక్షి గొంతుక డెస్క్ ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ మారుతారని ఆశించా.. కానీ ఎలాంటి మార్పులు రాలేదు.. మళ్లీ అవే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.రాజకీయ భిక్ష పెట్టిన ప్రాంతం గురించి పచ్చి అసత్యాలు చెప్పారని సీరియస్ అయ్యారు. తెలంగాణకు కేసీఆర్ చేసిన మేలు కంటే.. అన్యాయమే ఎక్కువ చేశారని అన్నారు. ఆరోపణలు చేయడం కాదు..దమ్ముంటే చర్చకు రావాలి.. వచ్చే జనవరి 2వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడతాం.. దమ్ముంటే కేసీఆర్ సమావేశాలకు రావాలని సవాల్ చేశారు. తెలంగాణకు ఎవరేం చేశారో సభలోనే చర్చిద్దామని అన్నారు.కలుగులోంచి ఎలుక బయటకు వచ్చినట్లు ఇవాళ కేసీఆర్ బయటకు వచ్చారని విమర్శించారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు వాత పెట్టడంతో కనువిప్పు కలిగిందని అన్నారు. కేసీఆర్ ఆర్థిక ఉగ్రవాది అని కీలక వ్యాఖ్యలు చేశారు. రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. నాలుగు రకాలుగా అవకాశాలు ఉంటే.. అన్ని రకాల అప్పులు చేశారని అన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న
# కొర్ర రవి నాయక్

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 21) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామం ఏనుగు చెరువు తండాలో 10వ వార్డు నెంబర్ కొర్ర రవి నాయక్.. వార్డు సభ్యులకు ఇచ్చిన మాట ప్రకారం.. ప్రమాణ స్వీకారం కంటే ముందే.. తన సొంత ఖర్చులతో వార్డులో బోరు వేయించి నీటి సౌకర్యాన్ని అందజేసిన స్వతంత్ర అభ్యర్థి రాజు నాయక్ మాట్లాడుతూ.. 10వ వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే నాకు తెలియపరచవలసిందిగా రవి నాయక్ వార్డు సభ్యులకు విజ్ఞప్తి చేశారు

## రామన్న పేట గ్రామపంచాయతీ కి ఎన్నికైన సర్పంచికి
# ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో సన్మానం



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండలం రావన్నపేట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సామాజిక వర్గానికి వకుళాభరణం మౌర్య మరియు మద్దుట్ల సర్పంచిగా సంకుర్తి తిరుపతి గెలుపొందారు. ఆదివారం వారిని జగిత్యాల జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వకుళ భరణం మౌర్య మాట్లాడుతూ నన్ను నమ్మి అభివృద్ధి నీ కాంక్షించి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్, ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ప్రచార కార్యదర్శి సామల లక్ష్మీనారాయణ, ఎన్ హెచ్ ఆర్ సి జగిత్యాల పట్టణ అధ్యక్షుడు గుగ్గిళ్ళ సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి కోల రాజేశం గౌడ్ మల్యాల మండలం అధ్యక్షుడు బొమ్మ కంటి మహేష్, మల్యాల మండలం ఉపాధ్యక్షుడు కరబూజ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సన్మానించిన లోకల్
# బాయ్స్ యూత్ సభ్యులు

జగిత్యాల జిల్లా డిసెంబర్ 21 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి ( గంగాధర మధుసూదన్ ) గొల్లపెల్లి మండల కేంద్రంలో ఆదివారం లోకల్ బాయ్స్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో సభ్యుడు ఆవుల చంద్రశేఖర్ 08వ వార్డు సభ్యుడి గా ఘన విజయం సాధించిన సందర్భంగా యూత్ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆవుల చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లో పొందుపరచిన హక్కుతో నేను ఈరోజు వార్డు సభ్యుడుగా పోటీ చేసే హక్కును మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్య అయినా పరిష్కార దిశగా అడుగు వేస్తూ పెద్దల సలహాలతో నా తోటి మిత్రుల సలాలతో ముందుకు సాగుతాను అభివృద్ధికి తోడ్పడుతాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాతల మహేష్, భోజన శ్రీకాంత్, జెర్పోతుల రాజేష్,మద్దూరి అశోక్,మున్నపటి ప్రశాంత్, రాకేష్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.



## కరాటే పోటీలో సిల్వర్ మెడల్
# సాధించిన శ్రీశాంత్

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 21, (మనసాక్షి గొంతుక):హన్మకొండలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్ర జంట పట్టణం శివునిపల్లి గ్రామానికి చెందిన చిలగాని శ్రీశాంత్ సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా శ్రీశాంత్ మాట్లాడుతూ వెయిట్ కేటగిరీలో 72 కిలోల విభాగంలో సిల్వర్ బ్రాంచ్ మెడల్ ను హన్మకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. శ్రీశాంత్ ను పలువురు మిత్రులు, బంధువులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ పెసరు సారయ్య, పొన్న శివ, బండారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాసిన
# రాజ్యాంగం మహాగ్రంధం



జగిత్యాల జిల్లా డిసెంబర్ 21 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్,సిరికొండ తిరుపతి ఆధ్వర్యంలో గౌరవ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరణ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నారు ముఖ్య అతిధిగా నూతనగా ఎన్నికైన గొల్లపెల్లి సర్పంచ్, నల్ల నీరజ సతీష్ రెడ్డి,ఉప సర్పంచ్ గురుజల బుచ్చిరెడ్డి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ నల్ల నీరజ,సతీష్ రెడ్డి,ఉప సర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి, కార్యవర్గ సభ్యులకు సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా నూతనగా ఎన్నికైన సర్పంచ్ నీరజ,సతీష్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గొప్ప వ్యక్తి అంటే మానవాళికి నిస్వార్థంగా సామాజిక మార్పు కోసం కృషి మహనీయుడు న్యాయం సమాజ శ్రేయస్సు కోసం పనిచేసిశారు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈరోజు మనమందరం ఈ కార్యక్రమంలో పాలు పండించుకున్నందుకు ఎంతో సంతోషిస్తున్నాను మహనీయుడు అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగని గౌరవిస్తూ ముందుకు సాగుతానని తెలిపారు.కార్యక్రమంలో నూతన సర్పంచ్,నల్ల నీరజ,సతీష్ రెడ్డి,ఉప సర్పంచ్ గురుజల బుచ్చిరెడ్డి,కార్యవర్గ వార్డు సభ్యులు,మరియు జిల్లా వికలాంగుల సంఘం ఉపాధ్యక్షులు తాంద్ర రాజయ్య,నక్క విజయ్,చిర్ర దిలీప్ నాయవాది,బాంబ్ షేప్ జిల్లా అధ్యక్షుడు రేవల్ల రవీందర్, శాలివాహన కుమ్మరి సంఘం అధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్,వేల్పుల రాజేష్, సిరికొండ తిరుపతి,అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## 42 వ జాతీయ మహాసభల
# కరపత్రాల ఆవిష్కరణ



జగిత్యాల జిల్లా డిసెంబర్ 21 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో ఇంప్లిమెంట్ చేసి రాజ్యాంగం లో ఉన్న రిజర్వేషన్స్ లను బీసీ ఎస్సీ ఎస్టీ లకు జనాభా దామాషా ప్రకారం పంచాలని డిమాండ్ చేశారు అనంతరం బంసెఫ్ %ఃడ% రాష్ట్రీయ మూలాల నివాసి సంఘం (ఆర్ఎంఎస్) 42 వ జాతీయ మహాసభల కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బంసెఫ్ జిల్లా అధ్యక్షులు రెవెల్లి రవీందర్,కోశాధికారి బంగారు జితేందర్,రెవెల్లి సచిన్ చంద్ర, నూతన ఉప సర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి,చిర దిలీప్ న్యాయవాది, జిల్లా వికలాంగుల సంఘం ఉపాధ్యక్షులు,తాంద్ర రాజయ్య నక్క విజయ్,శాలివాహన కుమ్మర సంఘం మండల అధ్యక్షుడు,సిరికొండ తిరుపతి, శాలివాహన కుమ్మర సంఘం అధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, బోనగిరి భాస్కర్,సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్,సిరికొండ తిరుపతి చెవులమద్ది రాజయ్య,లు పాల్గొన్నారు.

## మధిర మరియు పరిసర ప్రాంత
# ప్రయాణికులకు శుభవార్త





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్
మధిర నుండి మడుపల్లి-అనిగండ్లపాడు మీదుగా పెనుగంచిప్రోలు కు ఎక్స్ప్రెస్ బస్సు సర్వీసును నడుపుతున్నట్లు మధిర డిపో మేనేజర్ డి.శంకర్రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సర్వీస్ బస్సు ప్రతిరోజు మధిరలో ఉదయం 07:00 గంటలకు బయలుదేరి మడుపల్లి-అనిగండ్లపాడు మీదుగా పెనుగంచిప్రోలు కు వెళు ంది.మరియు తిరిగి ఉదయం 08:00 గంటలకు పెనుగంచిప్రోలు నుండి బయలుదేరి అనిగండ్లపాడు, మడుపల్లి మీదుగా మధిర కు చేరుకొంటుంది.కావున ఈ సదవకాశాన్ని మధిర మరియు పరిసర ప్రాంత ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని మధిర డిపో మేనేజర్ కోరారు.



## మధిర రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా
## వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యములో వైయస్ రాజశేకర్ రెడ్డి కుమారుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 54 వ జన్మదినం సందర్భంగా వైయస్సార్ సర్కిల్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద 54 కెజిల కేక్ కట్టింగ్ అనంతరం మధర్ థెరిసా సేవ సదనంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కటికల రాజశేఖర్ రెడ్డి పుల్లారావు బొగ్గుల శ్రీనివాస రెడ్డి జేవీ రెడ్డి సాంబిరెడ్డి సాయిరెడ్డి మస్తాన్ రెడ్డి,బాబురావు సాయి కొండలు సాయి పృద్వి పిచ్చిరెడ్డి కృష్ణారెడ్డి రంగారెడ్డి కటికల సీతారామరెడ్డి పాపయ్య కేశవరావు విష్ణువర్ధన్ రెడ్డి మరియు వైయస్సార్ అభిమానులు, వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి
# కట్టుబడి పనిచేయాలి



స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 21, (మనసాక్షి గొంతుక):గ్రామప్రజల సమస్యలు పరిష్కరిస్తూ సర్పంచులు గ్రామాభివృద్ధికి కృషి చేయాలని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలసి ఎంపి కావ్య ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసిన పంచాయితీ వ్యవస్థను బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని అన్నారు. రాజీవ్ గాంధీ నేతృత్వంలో చేసిన రాజ్యాంగ సవరణతో గ్రామ పంచాయితీలకు కేంద్రం నుంచి నేరుగా నిధులు వచ్చే విధానాన్ని కాంగ్రెస్ తీసుకొచ్చిందని గుర్తు చేశారు. గ్రామ స్వరాజ్యానికి పునాది వేసింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం ఆ బాధ్యతల నుంచి తప్పుకోవాలని చూస్తోందని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఇప్పటివరకు కేంద్రం 90 శాతం నిధులు ఇస్తున్న పరిస్థితి నుంచి, కేవలం 60 శాతం మాత్రమే ఇవ్వాలనే ప్రతిపాదన ముందుకు వస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గ్రామీణ వ్యవస్థకు అండగా నిలుస్తుందని, భవిష్యత్తులో కూడా గ్రామ స్వరాజ్యాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు. సర్పంచులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇదే ఉత్సాహంతో కష్టపడి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సీనియర్ నేత భూర్ల శంకర్, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా జడ్జి చేతుల మీదుగా రివార్డ్ ఫారం అందుకున్న శ్రీనివాస్ అడ్వకేట్..


మెగా లోక్ అదాలత్ కార్యక్రమం లో భాగంగా అత్యధికంగా ఆక్సిడెంట్ క్లెయిమ్ కేసులు రాజీ అయిన సందర్భంగా ఖమ్మం గౌరవ జిల్లా జడ్జి చేతుల మీదుగా అవార్డ్ ఫారం ను అందుకున్న మధిర మండలం రాయపట్నం గ్రామానికి చెందిన అడ్వకేట్ శ్రీనివాస్.ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ముత్యంపేట సర్పంచ్, ఉప సర్పంచ్ లకు హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో సన్మానం

మన సాక్షి గొంతుక /మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సామాజిక వర్గానికి చెందిన దారం ఆది రెడ్డి ని మరియు ఉప సర్పంచి కందరి ముత్యంరెడ్డి ఆదివారం వారి గృహంలో జగిత్యాల జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దారం ఆదిరెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మి అభివృద్ధి నీ కాంక్షించి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ముత్యంపేట, కొండగట్టు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని గ్రామంలోని సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించాలని అలాగే దిగువ కొండగట్టులో గల మూత పడిన మరుగుదొడ్లు వినియోగంలోకి తీసుకువచ్చి భక్తులకు ఇబ్బంది కలగకుండా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్, ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ప్రచార కార్యదర్శి సామల లక్ష్మీనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి కోల రాజేశం గౌడ్ మల్యాల మండలం అధ్యక్షుడు బొమ్మ కంటి మహేష్, కొడిమ్యాల మండల కార్యదర్శి వీరబత్తిని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా ముద్దుబిడ్డ నూకల రంగారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 21 హైదరాబాద్ గరిడేపల్లి మండల కేంద్రంలో వయోభారంతో మ ృతి చెందిన సిపిఐ నాయకుడు నూకల రంగారెడ్డి పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.గరిడేపల్లి మండల కేంద్రంలో రైతాంగ ఉద్యమాల్లోనూ, అలాగే వ్యవసాయ కార్మిక సంఘ పోరాటాల్లోను ముందుండి పోరాడే వ్యక్తి అని ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కొరకు అలుపెరగని పోరాటం చేశారని ముఖ్యంగా దొడ్డ నరసయ్య దొడ్డ నారాయణరావు పాల్వాయి రా%శీ% కోటేశ్వరరావు ల నాయకత్వంలో హుజూర్ నగర్ పాత తాలూకాలో నిర్వహించిన అన్ని ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని వారు గుర్తు చేశారు.ఇవాళ దేశంలో పెట్రేగి పోతున్న మతోన్మాదుల నుంచి దేశాన్ని కాపాడటమే ఆయనకిచ్చి ఘన నివాళి అని, కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కమ్యూనిస్టులను అంతం చేస్తామని బీరాలు పలుకుతున్నారని, ప్రపంచంలో గాని దేశంలో గాని కమ్యూనిజాన్ని అంత మొందించడం ఎవరి తరం కాదు అని వారు అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు త్రిపుర%శీ% సుధాకర్ రెడ్డి, ఎడవల్లి అంజన్ రెడ్డి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో దీటుగా ఎదుర్కొందాం...





మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం స్థానిక శ్రీనివాస గార్డెన్లో బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ కార్యకర్తల సమీక్షా సమావేశం మండల ఇంచార్జ్ బండకింది హరిబాబు గౌడ్, అధ్యక్షతన మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల్లో సర్పంచులుగా పోటీ చేసి గెలుపొందిన సర్పంచులు ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎక్కడ నిరాశ చింతవద్దని సర్పంచుల గెలిచిన అభ్యర్థులను అభినందించారు. ఓటమి చెందిన అభ్యర్థులు ఎక్కడ కూడా మనోధైర్యాన్ని కోల్పోవద్దని వారికి పార్టీ అండగా ఉండి భవిష్యత్తులో అవకాశం వస్తే ఎంపీటీసీలుగా గాని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో దీటుగా ఎదుర్కొని గ్రామ గ్రామ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేద్దామని కాంగ్రెస్ పార్టీ నాయకులలో ధైర్యాన్ని నింపుతూ నయా జోష్ తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మాజీ సర్పంచ్ బాలకిషన్, బచ్చన్నపేట సర్పంచ్ నర్సింగరావు, బండ నాగారం సర్పంచ్ ఇజ్జగిరి రాములు, కట్కూర్ సర్పంచ్ బల్లరవీంద్రనాథ్, వివిఎస్ఆర్ నగర్ సర్పంచ్ గౌడుగు రేణుక కమలాకర్, నారాయణపూర్ సర్పంచ్ సప్ప శ్రీనివాస్, బోన కొల్లూరు సర్పంచ్ చిక్కుడు కల్పన కృష్ణ, బసిరెడ్డిపల్లి సర్పంచ్ సిద్ది నరసమ్మ మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డీ, కిసాన్ సెల్ నిదిగొండ శ్రీనివాస్, సిద్దులగుట్ట చైర్మన్ మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, జంగిటివిద్యనాథ్, మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు, కొయ్యడి శ్రీనివాస్,పిన్నిటి నారాయణరెడ్డి,గుర్రపు బాలరాజు , దాచేపల్లి రాజయ్య, అక్కిరెడ్డి శ్రీధర్,జ్యోతి భాస్కర్ ,మైపాల్ రెడ్డి , కోక్కలకొండ బాబు పట్టణ అధ్యక్షులు మహాత్మ చారి, గణపురం నాగేష్ వివిధమరియు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ గ్రామాల ఉపసర్పంచులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీని బలోపేతం చేస్తా...

## నక్క వాని గూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కన్రాజ్ రవీందర్





మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం నక్కవానిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కన్రాజ్ రవీందర్ ను గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, ఎన్నుకున్నారు. రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్ మాజీ మార్కెట్ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి, ఓబిసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, గ్రామ సీనియర్ నాయకుడు కామిడీ అమృతా రెడ్డి ఆధ్వర్యంలో ప్రకటించారు. అనంతరం నూతన అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన కన్రాజ్ రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందడంలో ముందుండి అందిస్తానని తెలియజేశారు. పేదల కోసం కాంగ్రెస్ పార్టీలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతాయని, దానికి రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన నిదర్శమని అన్నారు. గ్రామంలో ఉన్న అందరూ కాంగ్రెస్ పార్టీ నాయకులను కలుపుకొని రానున్న ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శి కొయ్యడి శ్రీనివాస్, బొట్టు గణపతి, ఉపాధ్యక్షులు బొట్టు సత్తయ్య గోదలపరశురాములు, కరికే శ్రీకాంత్ ,నక్క వెంకటేష్, కార్యదర్శి తుపాకుల దుర్గేష్, బైరగోని రాజు, బైరగొని కుమార్ ,గోదాల సంపత్, సహాయక కార్యదర్శి తలారి చంద్రయ్య ,బిచ్చల రాజు, ఎలగందుల సిద్దులు, గుర్రాల ఉపేందర్ ,పాక కిష్టయ్య ,కామెడీ నర్సిరెడ్డి ,గంపల ప్రదీప్, యూత్ అధ్యక్షులు బొట్టు అనిల్ కుమార్, యూత్ ఉపాధ్యక్షులు బైరగొని వెంకటేష్, బొట్టు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు మొగోల్ల జంబయ్య పంబాల నాగరాజు గోదాల లోకేష్ ,బుడిగే రాజు, బుడిగే నరేష్, పంపాల ప్రశాంత్, బొట్టు పరశురాములు, బొట్టు వెంకటేష్, బొట్టు జంపి, ఇంజు శేఖర్ ,ఇంజు కరుణాకర్ ,బొట్టు కమలాకర్, బొట్టు క్రాంతి ,గోలనుకొండ గణేష్, గుంటుపల్లి బాబు, బొట్టు వెంకటేష్, బొట్టు కుమార్ ,గౌడుగు నరేష్, గౌడుగు మహేందర్, తుర్కపల్లి బాబు, ఇంజు అనిల్, గంపల మహేందర్ ,గంపల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ నరసింహారావు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మార్కెట్ యార్డ్ పరిధిలో మెప్మా మరియు పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావుఅనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు సన్నధాన్యానికి కింటా ఒక్కంటికి 500 రూపాయలు బోనస్ గా ఇవ్వటం ధాన్యం రైతుల మొహాల్లో ఆనందాన్ని నింపింది.గత మూడు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బోనస్ నిధులను సంబంధిత శాఖ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ద్వారా రైతులు ఖాతాల్లో జమచేసినారు.ఈ విషయమై ఆదివారం మధిర మార్కెట్ యార్డ్ లో కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడిన అనంతరం తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి,వ్యవసాయ శాఖ మంత్రులకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.వీరి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్,బాణావత్ రమణా నాయక్,కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు,ఆవుల కిరణ్,ఆత్మ కమిటీ డైరెక్టర్ గోపాలరావు,షేక్ జానీ భాష, రైతులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్న
# కల్వకుంట్ల కుటుంబం



**స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 21, (మనసాక్షి గొంతుక)** :తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం అన్నివిధాలుగా దోచుకున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం స్టేషన్ ఘన్‌పూర్ జంట పట్టణం శివునిపల్లిలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో 143 గ్రామ పంచాయతీలలో 98 కాంగ్రెస్, ఇద్దరు రెబల్స్, ముగ్గురు ఇండిపెండెంట్లు గెలిచారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్ స్థానాలు సాధించిన నియోజకవర్గం స్టేషన్ ఘన్‌పూర్ అని తెలిపారు. ఇటీవల ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలకు 25 లక్షల రూపాయలు చొప్పున అభివృద్ధి నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీతో కలసి పనిచేస్తున్నాని అన్నారు. వాళ్ళు పదే పదే పార్టీ ఫిరాయింపులు పార్టీ ఫిరాయింపులు అంటున్నారు మరి మీ ప్రభుత్వ హయాంలో 36 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టుగా చెప్తున్నారు ఏ ఒక్కరిపైన అయిన అనర్హత వేటు వేసారా అని ప్రశ్నించారు. కేటీఆర్ నాయకత్వంలో పోటీ పడలేకనే మతి భ్రమించి మాట్లాడుతున్నాడని విమర్శించారు. నీ తండ్రి కంటే పెద్ద వయస్సు నాదని, కేసీఆర్ 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేస్తే నేను 14 సంవత్సరాల మంత్రిగా పనిచేసానని అన్నారు. ఇక్కడ బిఆర్ఎస్ వాళ్ళు నా ఫోటో ఫ్లెక్సీలలో పెట్టుకుంటున్నారు. చాలా సంతోషం నాకేం అభ్యంతరం లేదని అలా ఎందుకు పెట్టుకుంటున్నారంటే వాళ్ళ బొమ్మ పెట్టుకుంటే ఓట్లు పడతలేవు. పక్కనున్నోడు వచ్చి ప్రచారం చేసిన ఓట్లు పడతలేవు అని ఇలా అయినా పార్టీని కాపాడుకుందాం అని నా ఫోటో పెట్టుకుంటున్నారని ఏద్దేవా చేశారు. అన్ని పార్టీలకు స్టేషన్ ఘన్‌పూర్ లో ఒకే ఒక్క మగాడు కడియం శ్రీహరి మాత్రమేనని అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గమే నాకు దేవాలయమని, నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్ళని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ చైర్ పర్సన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, భూర్ల శంకర్, జిల్లా, నియోజకవర్గ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నాగులవంచ శ్రీ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థులకు మొదటి బహుమతి

**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**
ఎస్ఎఫ్ఎస్ హై స్కూల్ బల్లేపల్లి లో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2025 సీనియర్ విభాగంలో వేస్ట్ మేనేజ్మెంట్ అండ్ ఆల్టర్నేటివ్ ప్లాస్టిక్ థీమ్ విభాగంలో చింతకాని మండల పరిధిలో నీ నాగులవంచ శ్రీ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థులు అయిన ఎస్.కె వసీఫ్ అక్మల్,కే పుష్పక్,చంద్ర లకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లాస్థాయి ప్రథమ బహుమతి,ప్రశంసాపత్రాన్నిఅందజేశారు.జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2025లో భాగంగా సీనియర్ విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో శ్రీ గ్లోబల్ హైస్కూల్ నాగులవంచ నీ నిలబెట్టిన విద్యార్థులతో పాటు,విద్యార్థులకు సహకరించిన సైన్స్ టీచర్స్ పవన్ కుమార్ కృష?లని శ్రీ గ్లోబల్ పాఠశాల కరస్పాండెంట్ ఇనుకుళ్ళ దివాకర్ రెడ్డి అభినందించారు.జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులను, పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.




## అపరిశుభ్రంగా మధిర ట్యాంక్ బండ్

**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**మధిర పట్టణంలో ట్యాంక్ బండ్ నిర్మించాక పట్టణ ప్రజలు ఆహ్లాదం కొరకు ట్యాంక్ బండ్ కు వస్తుంటారు. మార్నింగ్ వాక్ కోసం ప్రజలు అధిక సంఖ్యలో ప్రజలు ట్యాంక్ బండ్ కు వస్తున్నారు. ట్యాంక్ బండ్ మీద పానీ పూరి బండ్లవారు తమ వ్యాపారం చేసుకొని ప్లాస్టిక్ ప్లేట్లు,ప్లాస్టిక్ గ్లాసులు,వ్యర్థాలను చెరువులోపల పడేస్తూ అపరిశుభ్రంగా చేస్తున్నారు. చేరువు ఫెన్సింగ్ లోపల గుట్టలు గుట్టలుగా వ్యర్థాలను పడేస్తున్నారు అవి దుర్గంధం వెదజల్లుతూ నీటిలో కలిసి విషతుల్యం అయి చెరువులో చేపలకు,ఈత కొట్టె వారికీ ప్రమాదకరంగా మారుతున్నాయి. మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి అక్కడ ఉన్న వ్యర్థాలు తొలగించగలరని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అవుట్సోర్సింగ్ జేఏసీ సమావేశం



**గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న సానిటేషన్ సఫాయి కార్మికులు మరియు సానిటరీ ఇన్స్పెక్టర్స్ వాటర్ సెక్షన్ ఉద్యోగులు బిల్ కలెక్టర్ కంప్యూటర్ ఆపరేటర్లు వర్క్ ఇన్స్పెక్టర్లు ఇతర విభాగాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ మున్సిపల్ మున్సిపల్ ఉద్యోగులందరికీ నాంపల్లి హైదరాబాద్ వేదికన సమీక్ష సమావేశం జరిగింది సమీక్ష సమావేశంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సమస్యలను ఒకే గొంతుకతో ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లడం మరియు అన్ని విభాగాల కార్మికుల ఐక్యత వేతనాలు ఉద్యోగ భద్రతపై సమిష్టి పోరాటానికి రూపకల్పన నో ప్రభుత్వంపై ఒకే వేదిక నుంచి వినిపించాలని నిర?యం తీసుకోవడం జరిగింది ఇది మన హక్కుల కోసం ఐక్యత తీసుకునే తొలి అడుగు తో మన గొంతు బలంగా వినిపించాలని నిర?యించడం జరిగింది ఈ సమావేశానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు బండారి రవి ఆడెపు. శ్రీనివాస్ మహమ్మద్ యూసుఫ్ కనుకుంట్ల శివకుమార్ బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




## ఉత్తమ అవార్డు అందుకున్న చిదిరాల. నవీన్ కుమార్...

**మన సాక్షి గొంతుక /తొర్రూర్ డిసెంబర్ 21...** హైదరాబాద్ లో జరిగిన వాసవి క్లబ్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ అధ్యక్షులు.ఇరుకుల్ల.రామకృష? చేతుల మీదుగా తొర్రూర్ వాసవి క్లబ్ అధ్యక్షులు సీఎన్కే ఇన్రా ేడెవలపర్స్ అధినేత అయిన చిదిరాల .నవీన్ కుమార్ కు ఉత్తమ అధ్యక్ష అవార్డు అందుకున్నారు. ఈ సందరరేగా నవీన్ కుమార్ మాట్లాడుతూ..తొర్రూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 350 పైచిలుకు సేవా కార్యక్రమాలకు కాను ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని చిదిరాల. నవీన్ కుమార్ అన్నారు. సేవే మార్గంగా చేసిన కార్యక్రమాలకు అవార్డు రావడం అవార్డు కోసం ఎంపిక చేసిన కమిటీకి సహకరించిన వాసవి క్లబ్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపినారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ బాధ్యులు, వసంత్ క్లబ్ గవర్నర్ వేంశెట్టి కిషోర్, తొర్రూర్ వాసవియన్ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గౌరీ శంకర్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడి పూజ



**మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్**మల్యాల మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం అయ్యప్ప మహపడిపూజ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన గాజుల మల్లేశం ఆధ్వర్యంలో స్వాములు పూజ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలు రకాల పూలతో స్వామివారిని అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షపరులు స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మల్యాల మార్మోగింది. ఈ మహపడిపూజ మహెూత్స వానికి పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.




## చేగుంటలో ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు డిసెంబర్ 21**
మెదక్ జిల్లా చేగుంట లోని శ్రీ కార్తవీర్యా యోగాసనంలో ఈరోజు ప్రపంచ ధ్యాన దినోత్సవ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కరణం గణేష్ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న ఐక్యరాజ్యసమితి యు ఎన్ లో ప్రకటించింది. ఇది ధ్యానం యొక్క మానసిక శారీరక ప్రయోజనాలపై అవగాహన పెంచడానికి ఒత్తిడిని తగ్గించి ప్రశాంతమైన జీవితాన్ని ప్రోత్సహించడానికి జరుపుకుంటారని, ఈ రోజును భారతదేశం సహకారంతో యుఎన్ జీ ఏ తీర్మానం ద్వారా గుర్తించారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం 2024 ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించింది. డిసెంబర్ 21నే ఎందుకు నిర్వహిస్తారు అంటే ఈరోజు ఉత్తర అర్ధగోళంలో శీతాకాలయనాంతం రోజు ఇది చీకటి నుండి వెలుగులోకి మారడానికి సూచిస్తుంది. ఆత్మ పరిశీలన మరియు అంతర్గత ప్రశాంతతకు ఇది ప్రతీకా ఆని పేర్కొన్నారు. దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే అవగాహన కల్పించడం ధ్యానం యొక్క ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు తెలియజేయడం అని తెలిపారు. మరియు ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి ఆందోళన తగ్గించడం జ్ఞాపకశక్తి ఏకాగ్రతను మెరుగుపరచడం నిరంతరం చక్కగా ఉండేలా చేయడం వంటివి ధ్యానం ద్వారా సాధ్యమవుతాయి మరియు శాంతిని ప్రోత్సహించడం మానసిక మరియు శారీరక ఆరోగ్యంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా శాంతించడం దీని లక్ష్యం ప్రపంచ ధ్యాన దినోత్సవం అనేది ధ్యానాన్ని రోజువారి జీవితంలో భాగం చేసుకోవడానికి అంతర్గత ప్రశాంతతను పెంపొందించుకోవడానికి ఒక ప్రపంచ వేదిక అందిస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో యోగ సాధకులు మనోహర్, సంతోష్ కుమార్, పెంటగౌడ్,ప్రశాంత్, చంద్రశేఖర్, పూర్ణచందర్, మహేష్, లింగమూర్తి నాంపల్లి శ్రీనివాస్ సంజీవులు తదితరులు పాల్గొన్నారు.





## పుట్టిన రోజు మహోత్సవ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం, శిరసనగండ్ల గ్రామ వార్డు మెంబర్ డోరేపల్లి నరేష్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై వారి పుత్రిక హవిల పుట్టిన రోజు మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నతదనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా వార్డు మెంబర్ గా ఎన్నికైన డోరేపల్లి నరేష్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నవీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,శిరసనగండ్ల ఉప సర్పంచ్ శివలింగాచారి, సీనియర్ నాయకులు గోవింద్ రెడ్డి, శ్రీను,శంకర్,ఫాస్టర్,శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,కోడుమూరు వెంకటరెడ్డి,బుసిరెడ్డి మట్టా రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, నితిన్ మరియు శిరసనగండ్ల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

### కబడ్డీ రాష్ట్రస్థాయిలో ఆడనున్న నీరుకుళ్ళ క్రీడాకారుడు

# కీతా అనిల్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 21 హైదరాబాద్ నీరుకుళ్ళ గ్రామంలోని సీనియర్ కబడ్డీ రాష్ట్రస్థాయి ఆటలకు క్రీడాకారుడు కీతా అనిల్ సెలెక్ట్ అయ్యాడు. కరీంనగర్ జిల్లాలోని జరగబోయే రాష్ట్రస్థాయి కబడ్డీ ఆటల్లో తాను పాల్గొని ఆడనున్నాడు. గ్రామం నుండి అంచేలంచలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయి క్రీడాకారుడుగా గుర్తింపు పొందిన అనిల్ రాష్ట్రస్థాయిలో ఆడడం పట్ల నీరు కుళ్ళ గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రీడల్లో రాణించి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు అలాగే గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని నీరుకుళ్ళ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

### ప్రమాణ స్వీకారం చేయబోతున్న ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు

#### మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిద బచ్చన్నపేట మండలం సోమవారం రోజున ఉప సర్పంచ్ గా 3 వార్డు బైరు రజిత , వార్డు సభ్యులు 4 వార్డు తౌటి భవానీ,5 వార్డు గర్నపల్లి అంజయ్యా,6 వార్డు శివరాత్రి రాజు,7 వార్డు దిద్దిగా చంద్రమ్మ,8వార్డు కర్ర భాస్కర్,9 వార్డు దేవరకొండ మల్లేశం,10 వార్డు కక్కెర్ల ఉమ రాణి,11వార్డు కక్కెర్ల విజయలక్ష్మి,12వార్డు గంధమ్మల్ల మాధవి లు ప్రమాణస్వీకారం చేయబోతున్న సందర్భంగా వారికే మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు గ్రామ అభివృద్ధికి ముందుండి కృషి చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని కోరారు. సోమవారం రోజునా బచ్చన్నపేట గ్రామంలో ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మండల నూతన సర్పంచ్ పాలకమండలికి శుభాకాంక్షలు

#### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న..



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలో పలు గ్రామాలలో నూతన పాలకమండలి సర్పంచ్ ,ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లుగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న అందరికీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న హార్దిక శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంను అభివృద్ధి చేసే బాధ్యత సర్పంచులు తీసుకొని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని, ప్రభుత్వం గ్రామాలకు అనేక నిధులు ఇస్తుందని, గ్రామాల రూపురేఖలు మార్చే బాధ్యత మనందరిపై ఉందనిఅన్నారు.ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కరించి, అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. మండలంలో ఎప్పుడు అందుబాటులో ఉంటామని ఈ సమస్య వచ్చిన మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే బాధ్యత మాదని అన్నారు ఈ సందర్భంగా మరోసారి సర్పంచులకు, ఉపసర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు

### ప్రమాణ స్వీకారం చేయబోతున్న సర్పంచ్లకు

# హార్దిక శుభాకాంక్షలు

#### కాంగ్రెస్ పార్టీ నాయకుడు జిల్లా సందీప్....



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలంలో పలు గ్రామాలలో ప్రమాణ స్వీకారం చేయబోతున్న సర్పంచులకు, ఉపసర్పంచ్ లకు ,వార్డు మెంబర్లకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు జిల్లా సందీప్ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని, ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలియజేశారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డు మెంబర్లపై ఉందని ఈ ఐదు సంవత్సరాలు మీ పాలన ప్రజా పాలనలో అభివృద్ధి పథంలో నడవాలని కోరుకుంటూ ఈ సందర్భంగా మరోసారి సర్పంచులకు శు భాకాంక్షలు తెలియజేశారు.

## మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించండి...

### ప్రమాణ స్వీకారం చేయబోతున్న సర్పంచ్లకు శుభాకాంక్షలు

#### మాజీ ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం లో పలు గ్రామాల సర్పంచులుగా, ఉప సర్పంచ్లుగా, వార్డు మెంబర్లుగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న వారికి మాజీ ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులుగా ప్రజలు ఎన్నుకొని గ్రామ బాధ్యతను మీపై ఉంచినందున ఆ నమ్మకంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. గ్రామ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. పల్లెల్లో ఉన్న ఏ సమస్య అయినా మీ దృష్టికి వచ్చినప్పుడు పక్షపాతం చూపకుండా పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి గ్రామాలలో అభివృద్ధిని చేపట్టి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మరోసారి అందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు.

## కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీలో మండల ఇంచార్జి బండకింది హరిబాబు గౌడ్ మాజీ మసూద్ ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. కొడవటూర్ గ్రామానికి చెందిన రాష్ట్ర రజక సంఘం ఉపాధ్యక్షుడు మిన్నలాపురం జలంధర్, వారితో పాటు పలువురు నాయకులకు రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొడవటూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లం శ్రీనివాస్,మల్లం సిద్దులు, రవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



### ముదిరాజ్ సర్పంచ్ లను మరియు వార్డ్ మెంబర్ లకు

# సన్మానం

మన సాక్షి గొంతుక మండలంలోని కట్కూరు, వి ఎస్ ఆర్ నగర్ ముదిరాజ్ కులస్తుల సర్పంచులను మరియు వార్డ్ మెంబర్లను ఎం కె ఎం కె ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం విదేయ్ కుమార్ ఘనంగా సత్కరించారు. వి ఎస్ ఆర్ నగర్ సర్పంచ్ గొడుగు రేణుక కమలాకర్, కట్కూర్ సర్పంచ్ బల్ల రవీందర్ నాథ్, వార్డ్ మెంబర్లు గంజి గోపాల్, చింతల భాస్కర్, చింతల శ్రీనివాస్, గొడుగు మహాలక్ష్మి నరసింహులు, పుట్ట మహేష్ లను సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొందిన ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధికి నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ముదిరాజ్ కులస్తుల ఐక్యతతో పాటు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగం అధ్యక్షుడు గొడుగు రాజనర్సయ్య, పుట్ట నరసింహులు, అశోక్, బాల్ రాజు, శ్రీనివాస్, కనకారావు బోయిని శ్రీకాంత్ బోయిని మహేష్ రాజు పండుగ సుధాకర్ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

